క్లుప్తంగా

దంచికొట్టిన వాన



ఖానాపూర్‌లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం తెల్లవారుజా మున భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీల్లోని రోడ్లపై వరద ప్రవహించింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.ఐదు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం నా యకులు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, డైరెక్టర్ సాయికిరణ్, మధు, శివాజీ, కమలాకర్, గజేందర్, రాజన్న, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్క నాటుతున్న డీపీవో శ్రీనివాస్

ఖానాపూర్: వనమహోత్సవంలో భాగంగా ప్రతీ గ్రామంలో మొక్కలు నాటి సంరక్షించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని మస్కాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ఆవరణలో పలు మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డుతో పాటు నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జీవరత్నం, ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్ రావు తదితరులు ఉన్నారు.

ఈ సార్ గ్రేట్..



గేటు ఎక్కి తోరణం కడుతున్న హెచ్‌ఎం

కుంటాల: కుంటాల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ముత్యం మండలానికి ఇన్‌చార్జి ఎంఈవోగా వ్యవహరిస్తున్నారు. గురువారం పా ఠశాలల పునఃప్రారంభం కావడంతో అటెండర్ లేకపోవడంతో తానే ఇలా గేటు ఎక్కి పాఠశాల ముఖ ద్వారానికి తోరణం కట్టారు.

గొల్లమాడలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

నర్సాపూర్(జి): ఈదురుగాలులు, వర్షానికి మండలంలోని గొల్లమాడలో పలుచోట్ల చెట్లు నేలకొరగగా.. విద్యుత్ స్తంభాలు వంగిపోయాయి. దీంతో గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. స్పందించిన లైన్ ఇన్‌స్పెక్టర్ నందు, జేఎల్‌ఎం రాజు విరిగిన చెట్ల కొమ్మలను తొలగించి వంగిన స్తంభాలను సరి చేయించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ పునరుద్ధరణకు గ్రామ నాయకులు నాకిడి నవీన్, దీక్షిత్ పటేల్, గుండోల్ల భోజన్న తమ సాయం అందించారు.

తైబజార్ వేలం వాయిదా

భైంసాటౌన్: పట్టణంలో తైబజార్ నిర్వహణకు నిర్వహించాల్సిన వేలం ప్రక్రియను వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న నిర్వహించే వేలానికి ఒకే దరఖాస్తు రావడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. తిరిగి ఈనెల 16వ తేదీ ఉదయం 11గంటలలోపు దరఖాస్తులు స్వీకరిస్తామని.. ఆసక్తి కల్గినవారు రూ.10వేలు దరఖాస్తు రుసుం, రూ80వేల ఈఎండీ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. 17న ఉదయం 11:30 గంటలకు వేలం ఉంటుందని తెలిపారు.

అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేయాలి

నిర్మల్‌రూరల్: ప్రభుత్వం తమను రెన్యువల్ చేయాలని నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేసే అతిథి అధ్యాపకులు గురువారం ప్రిన్సిపాల్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అధ్యాపకులు మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం తమను రెన్యువల్ చేయకపోవడంతో ఈనెల జీతం కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యాపకులు రంజిత్ కుమార్, రాథోడ్ నరేందర్, దిలీప్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

బడులు పునఃప్రారంభం



బాసర: కిర్గుల్ ప్రాథమిక పాఠశాల వద్ద..



ఖానాపూర్ జెడ్పీ హెచ్‌ఎస్ (బాలికలు)లో..



భైంసారూరల్ : దేగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పుస్తకాలు అందిస్తున్న ఉపాధ్యాయులు



భైంసాలోని ఏపీనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పుస్తకాలు అందిస్తున్న ఉపాధ్యాయులు



సోన్: న్యూవెల్మల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నోట్‌బుక్‌లతో విద్యార్థులు

వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయులు.. తరగతి గదులకు తోరణాలు కట్టి బడులను సుందరంగా తీర్చిదిద్దారు. డప్పుచప్పుళ్లు, పూలతో విద్యార్థులకు స్వాగతం పలికారు. తొలిరోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులు(యూనిఫాం), పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు అందజేశారు. ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంఈవోలు, హెచ్‌ఎంలతోపాటు ఇతర అధికారులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కుంటాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



పెంబి: కోసగుట్ట ఆశ్రమ పాఠశాలలో బ్యాండ్‌తో స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



నర్సాపూర్(జి) జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో యూనిఫాం, పుస్తకాలతో విద్యార్థులు



కడెం కేజీబీవీలో స్వాగతం పలుకుతున్న ఎస్‌వో విమల



లక్ష్మణచాంద: పార్‌పెల్లిలో యూనిఫాం ఇస్తున్న ఉపాధ్యాయులు



తానూరు: ఎల్విలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న టీచర్లు

హిందువులు సంఘటితంగా ఉండాలి



మాట్లాడుతున్న రాజు

నిర్మల్‌చైన్‌గేట్: హిందువులు సంఘటితంగా ఉంటూ దేశాన్ని కాపాడుకోవాలని శివాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మేడిసెమ్మ రాజు అన్నారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లాకేంద్రంలోని గాంధీ చౌక్‌లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాత్రోజీ అశోక్, శ్రీరాంమోజు భూపేశ్, జీఆర్ రాజు, కట్ట నర్సింహాచారి, పుదరి నగేశ్, పాలదే మహేందర్, కూన లింగన్న, రఘువీర పానీ, జంగిటి మల్లేశ్, ఇనుగుర్తి శంకరయ్య, వెంకటేశ్, చక్కరి గోపి పాల్గొన్నారు.

నాయకపోడ్ సమస్యలు పరిష్కరించండి



ఐటీడీఏ పీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

లోకేశ్వరం: జిల్లాలోని నాయకపోడ్ కులస్తుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర నాయకపోడ్ సేవా సంఘం కోశాధికారి సంగెం నర్సన్న అన్నారు. గురువారం ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నాయకపోడ్ అధ్యక్షుడు భీముడు, లోకేశ్వరం మండల ప్రచార కార్యదర్శి శివన్న, రమేశ్ ఉన్నారు.

రెవెన్యూ సదస్సులకు స్పందన



దరఖాస్తు పరిశీలిస్తున్న భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి



వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో రత్నకల్యాణి

భైంసారూరల్: భూ భారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారమవుతాయని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయగా ఆర్డీవో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ అశోక్, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

ఖానాపూర్: భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుజాత అన్నారు. గురువారం మండలంలోని కొత్తపేట్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 22 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మస్కాపూర్ పంచాయతీ పరిధి గంగాయిపేట్ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరించామని సీనియర్ అసిస్టెంట్ సబిత తెలిపారు. ఆర్‌ఐలు సత్యనారాయణ, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని అంజనీతండాలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో 25 దరఖాస్తులు, అర్లి(కె)లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఒకటి మొత్తం 26 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ వాహీదొద్దీన్, ఆర్‌ఐలు సుమలత, నవతజ్యోతి, జూనియర్ అసిస్టెంట్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలోని అడెల్లి, పెండల్‌దరి గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దార్ శ్రీదేవి అన్నారు. భూసమస్యలున్న రైతులు దరఖాస్తులు అందిస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ రవీందర్, ఎంఆర్‌ఐ వెంకటనర్సయ్య, సిబ్బంది రాకేశ్, స్వప్న, సుధాకర్, నర్సయ్య, సుమన్, రాజు, ఆయా గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

బాసర: మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పవన్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. భూసమస్యలున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముధోల్: మండలంలోని ఆష్టా గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించగా తహసీల్దార్ శ్రీలత రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొదటిసారి గ్రామానికి వచ్చిన తహసీల్దార్‌ను నాయకులు రావుల శ్రీనివాస్, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సరస్వతీ, తదితరులున్నారు.

లక్ష్మణచాంద: భూభారతి చట్టంతో రైతుల భూసమస్యలు పరిష్కారం అవుతాయని నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి పేర్కొన్నారు. గురువారం లక్ష్మణచాందలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ఆర్డీవో తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బందిని అడిగి దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఆర్‌ఐ, డీటీ బాబుసింగ్, ఆర్‌ఐ నరేందర్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

ఖానాపూర్: మండలంలోని గోడలపంపు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అబ్దుల్ మాజిద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దయానంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరె గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

బాసర: మండలకేంద్రంలోని రవీంద్రపూర్‌లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు భూమిపూజ చేశారు. దొప్పోల్ల నాగమణి, దొప్పల్ల జయశ్రీ అనే ఇద్దరు లబ్ధిదారులకు ఇళ్లు మంజూరైనట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, ఎంపీఓ గంగా సింఘ్, కార్యదర్శి ప్రసాద్‌గౌడ్ తదితరులున్నారు.

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో శివకుమార్ ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రావుల గంగారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సూర్యంరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బెజ్జంకి సాయంరెడ్డి, సుంక దిగంబర్, ముధోల్ రాములు, మోడం సాయన్న, లస్మన్న తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో 33 కేవీ విద్యుత్ లైన్ మార్పిడి కారణంగా లక్ష్మణచాందతోపాటు మండలంలోని పొట్టపెల్లి, తిర్పెల్లి, చామన్‌పెల్లి గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ మహేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

14 నుంచి మహా చండీయాగం

నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చే సంకల్ప బలం కాంగ్రెస్ ప్రభుత్వానికి కలిగేలా ఈనెల 14, 15 తేదీల్లో కరీంనగర్‌లో ఉద్యమకారుల ఆధ్వర్యంలో మహా చండీ యాగం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొట్టె శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లోని తపాలా నర్సింహస్వామి ఆలయంలో జరిగే యాగానికి ఉద్యమకారులు తరలిరావాలని కోరారు.

సీడీపీవోకు సన్మానం

ఖానాపూర్: ఖానాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవోగా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మిని గురువారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ, అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, లీలారాణి, మంగమ్మ, సాధన, కవిత, చంద్రకళ, చందురాణి తదితరులు ఉన్నారు.

పాఠశాలలు పరిశీలించిన అధికారులు



ముధోల్ ఆశ్రమ పాఠశాలలో వంటగది పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సుదర్శన్

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామ కేజీబీవీని గురువారం సెక్టోరియల్ అధికారి సలోమి కరుణ సందర్శించారు. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థినుల హాజరు, వసతుల గురించి ఎస్‌వో అన్నపూర్ణను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ముధోల్: మండలకేంద్రంలోని కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్ ముధోల్ పాఠశాలలను గురువారం స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ పరిశీలించారు. తరగతి గదులు, కిచెన్, స్టోర్‌రూం, బాత్‌రూం, ఆవరణను పరిశీలించి హెచ్‌ఎంలకు పలు సూచనలు చేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

తానూరు: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో నసీరొద్దీన్ అన్నారు. గురువారం తానూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి భోజనం చేశారు. పంచాయతీ కార్యదర్శి జలం సింగ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

అడుగుకో గుంత.. ప్రయాణానికి చింత



బాసర: బాసర పంచాయతీ పరిధిలోని మైలాపూర్ గ్రామం నుంచి ట్రిపుల్ ఐటీకి వెళ్లే రెండు కిలోమీటర్ల రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో తరచుగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బాసర–నిజామాబాద్–భైంసాకు వెళ్లే జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తూ గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లను పట్టించుకోవడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. వాహనదారుల ప్రాణాలు పోకముందే మా ఊరి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మైలాపూర్ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

రాళ్లు, మట్టి తొలగింపు



సాక్షి స్పందన

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్ నుంచి లక్ష్మణచాందకు వచ్చే డబుల్ రోడ్డు మార్గంలో వరి ధాన్యం ఆరబెట్టి మట్టి, రాళ్లను ఉంచారు. ధాన్యం విక్రయించిన తర్వాత మట్టిని, రాళ్లను తొలగించలేదు. దీనిపై ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 2న 'సాక్షి'లో రోడ్డు పైనే రాళ్లు, మట్టి శీర్షికన కథనం ప్రచురితమైంది. గురువారం అధికారులు స్పందించి రోడ్డుపై రాళ్లు, మట్టిని తొలగించారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

భైంసాటౌన్: పట్టణంలోని కిసాన్‌గల్లి శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురువారం నగదు బహుమతి అందజేశారు. పట్టణానికే చెందిన పారిశ్రామిక వేత్త సాదుల కృష్ణదాస్ మోరె శృతికి రూ.ఐదు వేలు, పాపిన్‌వార్ వృల్లేఖకు రూ.మూడు వేలు, శంతనకు రూ.2వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భోజన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు ఉన్నారు.

పీసీసీ ప్రధాన కార్యదర్శికి సన్మానం

నిర్మల్‌చైన్‌గేట్: ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎంబడి రాజేశ్వర్‌ను గురువారం జిల్లాకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. సీనియర్ నాయకుడికి అరుదైన గౌరవం దక్కిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓడ్నాల రాజేశ్వర్, వాజిద్, హైమద్‌ఖాన్, అయ్యన్నగారి పోశెట్టి, మోయినొద్దీన్, మొయిన్ బాయి, చిరంజీవి, సుంకరి భూమేశ్ పాల్గొన్నారు.

మురుగు సమస్యకు తాత్కాలిక పరిష్కారం

భైంసారూరల్: మండలంలోని కోతల్‌గాం గ్రామంలో బస్టాండ్ సమీపంలో తలెత్తిన మురుగునీటి సమస్యకు డీఎల్‌పీవో సుదర్శన్ తాత్కాలిక పరిష్కారం చూపారు. మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు గురువారం గ్రామానికి వచ్చి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఆయన వెంట ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు ఉన్నారు.

తెగిపడ్డ విద్యుత్ తీగలు.. తప్పిన ప్రమాదం

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్ సమీపం నుంచి ఏఎంకే ఫంక్షన్‌హాల్ వైపు వెళ్లే మార్గంలో విద్యుత్ తీగలు తెగిపడగా పెను ప్రమాదం తప్పింది. ఇరుకురోడ్లపై భారీవాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో లారీకి తీగలు తగిలి తెగిపడ్డాయి. దీంతో ఒక్కసారిగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు, ప్రజలు ఆందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు సరఫరా నిలిపివేసి.. అక్కడకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామానికి చెందిన సామ రూపేశ్‌రెడ్డి ట్రాక్టర్ బోల్తా పడి మరణించగా బాధిత కుటుంబాన్ని గురువారం నాయకులు పరామర్శించారు. జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, మధు, గోనె లక్ష్మీకాంత్ తదితరులున్నారు.

బాబా ఆలయంలో పూజలు

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండాలని కోరుతూ సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆచరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

శిశుమందిర్ పాఠశాలల్లో పూజ

ముధోల్: విద్యాసంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని ముధోల్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో గురువారం గణపతి, సరస్వతీ, లక్ష్మీదేవి పూజ నిర్వహించారు. వేదపండితులు ప్రకాశ్‌శాస్త్రీ, ప్రణీత్‌శాస్త్రీ మంత్రోచ్చరణల నడుమ పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్ దంపతుల చేత జరిపిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, ప్రధానోపాధ్యాయులు సారథిరాజు, సభ్యులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురువారం గాయత్రి యజ్ఞం, సరస్వతీ మాత పూజ నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీరాముల గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రబంధకారిణి సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.